కర్నూలు | నంద్యాల
వార్త
17 ఫిబ్రవరి 2026 మంగళవారం పేజీలు 4

# నల్లమల్లలో.. చిరుత పులి మృతి..?

**: అనుమానాస్పదంగా వాగులో చిరుత పులి కళేబరం**



**ఆత్మకూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

శ్రీశైలం నాగార్జునసాగర్ పెద్ద పులుల అభయారణ్యంలో ఓచిరుత పులి అనుమానాస్పదంగా మృతి చెందిన చిరుత పులి కళేబరాన్ని అటవీశాఖ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఒకవైపు నల్లమల్లలో మహాశివరాత్రి పాదయాత్రికులు మరోవైపు అటవీశాఖ అధికారుల పనితీరు నిర్లక్ష్యం అంటూ ఉన్నతాధికారులు బదిలీలు చేస్తున్నారు పెద్దపులి చిరుతపురుల సంరక్షణపై అటవీ శాఖ ఉన్నతాధికారులే నిర్లక్ష్యం చేస్తున్నారా లేక భక్తుల చాటున అటవీ లో అనుమానస్పదమైన వ్యక్తులు త్వరబడ్డారా అనే విషయాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం నల్లమల్లలో దాగి ఉన్న జంతుజాలంలో వన్య ప్రాణులు ప్లాస్టిక్ తో కూడిన విషపూరితమైన ఆహారాన్ని తిని ఇదివరకే ఎన్నో వన్య ప్రాణులు మృతి చెందిన సంఘటన అటవీ శాఖ అధికారులకు తెలిసిన విషయమే తాజాగా నల్లమల్లలో ఆ చిరుత పులి ఎలా మృతి చెందిందో అనే విషయంపై అటవీశాఖ అధికారులు విషయం తెలుసుకుని ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురయ్యారు. ఏది ఏమైనా ప్పటికీ నల్లమలలో వరుసగా చిరుతపులులు పెద్ద పులులు విషపూరితమైన ఆహారాన్ని తీసుకొని మృతి ఘోష పడుతున్నాయా లేక ఈ చిరుత పులి ఎలా మృతి చెందింది అనే విషయాలపై అటవీ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తును వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు సమాచారం నిజాయితీగా పనిచేసే అధికారులు లేకపోతే నల్లమలలో రహస్యంగా మృతి చెందుతున్న పెద్దపులి చిరుత పులి మృత్యు ఘోరాలను మరి ఎన్ని చూడాల్సి ఉంటుందో ఎవరికి అర్థం కాని పరిస్థితి అటవీ శాఖలో లక్షల మంది శ్రీశైలం పాదయాత్రగా తరలి వెళ్లారు ఈ పని ఎవరు చేశారు అనే విషయం రహస్యంగా మిగులుతుందా లేక పూర్తి వివరాలతో అటవీ శాఖ అధికారులు సమాచారం అందిస్తారా అనే విషయాన్ని వేచి చూడాల్సి ఉంది.

# బాధితులకు న్యాయం చేస్తాం

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 65 వినతులు**

**కర్నూలు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్పష్టం చేశారు. కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 65 ఫిర్యాదులు అందాయి. వాటిలో ముఖ్యంగా భూ ఆక్రమణ యత్నాలు, ఉద్యోగాల పేరుతో మోసాలు, ఆర్థిక మోసాలు, సంతకం ఫోర్జరీ, బెదిరింపులు వంటి అంశాలు ఉన్నాయి. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపించి, వేగంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సిఐలు మన్సరుద్దీన్, విజయలక్ష్మి పాల్గొన్నారు.



# కన్నుల పండువగా.. శ్రీశైల మల్లన్న రథోత్సవం..!

**భక్తజన సందోహం నడుమ మల్లన్న తెప్పోత్సవం**











**శ్రీశైలం ప్రాజెక్ట్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పురస్కరించుకొని నవాహిక దీక్షతో 11 రోజులపాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 9వ రోజైన సోమవారం నాడు శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిగాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కళ్యాణం కోసం జపాలు, పారాయణులు, చేశారు. అనంతరం మండపారాధనలు, పంచావరనార్చనలు, శివ పంచాక్షరి, నిత్య హోమాలు, రుద్రహోమం, చండీ హోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారం జరిపారు. అదే విధంగా సాయంకాలం ప్రదోషకాల పూజలు, జపాను స్థానాలు, రుద్ర పారాయణులు, హోమాలు చేశారు.

కన్నుల పండువగ శ్రీశైల మల్లన్న రథోత్సవం: ఇల కైలాసం శ్రీశైలం మల్లన్న క్షేత్రం నిత్య ద్వేదీపమానంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం ముక్కోటి దేవతలకు నెలవు.

**నిత్యం శివ పంచాక్షరి నామ:**

ప్రజ్వరిల్లుతూ ఓం నమశ్శివాయ అంటూ మనసారా వేడుకుంటుంటారు భక్తాదులు. ఆ పరమశివుని దర్శన భాగ్యం కొరకు రాష్ట్రాల సరిహద్దులను దాటి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తుంటారు. మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజున సాయంకాలం స్వామి అమ్మవార్ల రథోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. రథోత్సవంలో సాంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రథాంగపూజ, రథాంగ హోమం, రథంగా బలి, కార్యక్రమాలు నిర్వహించారు. రథాంగ బలిలో వసంతముతో నింపిన

• వివరాలు 2లో

# బండలాగుడు పోటీల్లో విజేత.. వెంకటగిరి ఎద్దులు

**క్రిష్ణగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

మండల పరిదిలోని చుంచు ఎర్రగుడి గ్రామంలో రామలింగేశ్వరస్వామి శివరాత్రి తిరునాల సందర్భంగా సోమవారం రోజు బండలాగుడు నిర్వహించారు. ఈ పోటీలను కర్నూలు పార్లమెంట్సభ్యులు బస్తీపాటి నాగరాజు ప్రారంభించారు. ఈ పోటీల్లో కోడుమూరు మండలం వెంకటగిరి గ్రా మానికి చెందిన రైతు బి.యల్‌కె బుల్స్ శశాంక్ శ్రేయ ఎద్దులు 5315.3 మీటర్లు లాగి మొదటిస్థానంలో నిలిచాయి. రెండవస్థానంలో



బి.యల్‌కె బుల్స్ శశాంక్‌శ్రేయ ఎద్దులే నిలిచాయి. మూడవస్థానంలో డోన్ మండలం సీసంగుంతల గ్రామానికి చెందిన ఆలా మదన్‌మోహన్‌రెడ్డి ఎద్దులు నిలిచాయి. నాలుగవ స్థానంలో డోన్ మండలం, కొచ్చేర్వు గ్రామానికి చెందిన ఉమాదేవి ఎద్దులు నిలిచాయి. ఐదవస్థానంలో డోన్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పెద్దసోమన్న ఎద్దులు నిలిచాయి. వీరికి దాతలు మొదటి బహుమతి పెద్దమద్దయ్య రెండవబహుమతి చిన్నమద్దిలేటి, మూడవబహుమతి నడిపి మద్దయ్య, చిన్న మద్దయ్య, 4వ బహుమతి రవికుమార్5వ బహుమతి బాలరంగడులు గ్రామపెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రూ40వేలు, 30వేలు, 20వేలు, 10వేలు, 5వేల రూపాయలు అందజేశారు.

# రైతులను ప్రోత్సహించేందుకే వృషభాల పోటీలు : మంత్రి ఎన్ఎండి ఫరూక్

**మహానంది, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తః**

రైతులను ప్రోత్సహించేందుకే రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి బండలాగుడు వృషభ పోటీలు నిర్వహిస్తున్నట్లు మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. సోమవారం మహానందిలో మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకొని అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. రైతుల ఆనందోత్సహాల మధ్యపోటీలను ప్రారంభించారు. అనంతరం మంత్రిని ఘనంగా సన్మానించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీకామేశ్వరీదేవి సమేత మహానందీశ్వరస్వామి వారి సన్నిధిలో మహాశివరాత్రి



బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈఅఖిల భారత ఒంగోలు జాతి వృషభాల బలప్రదర్శన ప్రారంభించడం చాల సంతోషంగా ఉందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఒంగోలు జాతి ఎద్దులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని మన రైతు సోదరులు తమ బిడ్డల కంటే మిన్నగా పెంచుకున్న ఈ పశుసంపదను ప్రదర్శించడం మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడమే అన్నారు. ఈపోటీల్లో పాల్గొన్న ప్రతిరైతు సోదరుడికి, వారి ఎద్దులకు నా శుభాకాంక్షలు తెలుపుతున్నా మన్నారు. ఈకార్యక్రమంలో కెసికెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల అద్యక్షురాలు బుడ్డారెడ్డి యశశ్వని, కోర్టు అర్గనైజర్ కె శివనాగిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, మండల క్లస్టర్ ఇంచార్జీ నరాల చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, గోపవరం సొసైటి చైర్మన్ గంగవరపు ఉమా మహేశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యాగంటిలో వైభవంగా కొనసాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**: కన్నుల పండువగా శ్రీ ఉమామహేశ్వరస్వామీ వార్ల కల్యాణోత్సవం**

**బనగానపల్లె ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

భక్తులతో క్రిక్కిరిసిన కల్యాణ ప్రాంగ ణమహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన యాగంటి శ్రీఉమామహేశ్వర దేవస్థానంలో ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ పూజల అనంతరం మూడవ రోజైన (తెల్లవారితే) సోమవారం వేకువజామున నాలుగున్నరగంటలకు శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం అత్యంత రమణీయంగా, వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు అర్ధరాత్రి లింగోద్భవ పూజల్లో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి దంపతులు గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేసారు. లింగోద్భవ పూజలు అనంతరం ఆలయ ఈవో, సహాయ కమిషనర్ డి పాండురంగారెడ్డి, ప్రత్యేకాధికారి సుధాకర రెడ్డిల పర్యవేక్షణలో ఆలయం దిగువన పెద్దకొనేరు సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణవేదిక వద్ద శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్ల ఉత్సవవిగ్రహాలను కొలువుదీర్చి ఆలయ, వేద పండితులు పూజారిమహేష్ శర్మ , కిషోర్ శర్మల మంత్రోచ్ఛరణాల నడుమ అంత్యంత వైభవంగా కల్యాణం నిర్వహించారు . ఈ కళ్యాణోత్సవంలో ఆలయ ఛైర్మన్ బండి మోళీశ్వరరెడ్డి దంపతులు పాల్గొన్నారు. శ్రీ స్వామివారి శ్రీ స్వామి వారి కల్యాణం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# భూములు మటు(మాయం)..!

- : దర్గాగా భూములు కబ్జా
- : కోతుల బావి దేవాలయం వద్ద ఉద్రిక్తత
- : ఆంజనేయ స్వామి విగ్రహం తొలగించిన అధికారులు
- : హిందూ సంఘాల మండిపాటు







**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

దేవాలయ భూములపై కబ్జా కన్నుపడింది. జాగా కనిపిస్తే చాలు అప్పనంగా ఆక్రమించేసుకుంటున్నారు. అడిగేవారు లేరని ఇష్టారాజ్యంగా కాజేస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దేవుడి భూములకు రక్షణ లేకుండా పోయింది. దేవాలయాల నిర్వహణ, ధూపదీప నైవేద్యం, సేవల కోసం ఎకరాలు, సెంట్లు భూములు ప్రభుత్వం కేటాయించింది. దైవసేవ చేసే వారికి కొంత భూమి˜సర్వీస్ ఇనామ్త్ కింద కేటాయిస్తారు. సంరక్షణకు దేవదాయ శాఖ, ధర్మకర్త కమిటీలు ఉంటాయి. రాజకీయ అండదండలు.. పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యం.. అక్రమార్కుల స్వార్థప్రయోజం వెరసి రూ.కోట్లు విలువైన దేవుడి మాన్యాలు అన్యాక్రాంతం అవుతున్న సంఘటనలు మనం రోజూ చూస్తూనే ఉన్నాం. అవినీతికి అలువాటు పడ్డ కొంతమంది అధికారులు కొందరికి మామ్ముళ్లు ముట్టజెప్పి ఏకంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ, దేవదాయ శాఖ, మఠాల భూములు ఖాళీగా కనిపిస్తే కబ్జాకు గురవుతున్నాయి. అలాంటి సంఘటనే ఎమ్మిగనూరులో చోటుచేసుకుంది. ఆంజనేయస్వామి మాన్యంపై స్వార్థపరుల కన్ను పడింది.. నేతలు కన్ను పడితే అది అన్యాక్రాంతం కావాల్సిందే. అంతా నా ఇష్టం.. ఎడాపెడా ఏం చేసినా అడిగేది ఎవడ్రా నా ఇష్టం.. అంటూ సినిమా పాటను తలపించేలా ఉంది ఎమ్మిగనూరు అధికారులు, నేతల తీరు. మునివిపాలిటీ పరిధిలో ఉన్న దేవాలయ, ప్రభుత్వ స్థలాల్లో సుమారు కోట్లు విలువ చేసే భూములు కబ్జాకు గురవుతున్నాయి. ఏకంగా జేసీబీలు, ట్రాక్టర్లు పెట్టి విగ్రహాలను తొలగిస్తున్న జిల్లా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు అంటున్నారు. అధికార పార్టీ నేతలు, ఆయా శాఖల అధికారులు అండదండలతోనే ప్రభుత్వ, దేవాలయ భూములు కబ్జా లకు గురవుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయాలకు సంబంధించిన దేవుని మాన్యాలే కబ్జాలకు గురవుతుంటే ఇక సామాన్య ప్రజల భూముల పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎమ్మిగనూరు నడిబొడ్డున కోట్ల కుంభకోణం జరుగుతున్న జిల్లా అధికారులు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. దేవాలయ , ప్రభుత్వ భూముల కబ్జా విషయంలో గతంలో ఓ మాజీ కౌన్సిలర్ జిల్లా కలెక్టర్ కి, ఎండోమెంట్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

• వివరాలు 2లో

# గోవిందా నామ స్మరణతో.. మారు మ్రోగిన బోరబండ

**తుగ్గలి,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:**

గోవిందా నామ స్మరణతో బోరబండ పుణ్యక్షేత్రంలోని శ్రీశ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీశ్రీ పక్కీరప్పస్వామి ఆలయాలు భక్తులతో మారు మ్రోగాయి. మండలంలోని ఉప్పర్లపల్లి గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరం అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీశ్రీపక్కీరప్పస్వామి ఆలయాలు మహాశివరాత్రి పర్వదినం సంధర్భంగా అనేక ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిక్కిరిసి పోయాయి.. సోమవారం శ్రీశ్రీ రామలింగేశ్వర



స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం, అభిషేకం, అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. శ్రీశ్రీపక్కీరప్పస్వామి , శ్రీఎల్లప్ప స్వామి, శ్రీ ఆంజనేయులు తాత ఉత్సవ మూర్తులకు గంగా స్నానం ఆచరించారు. దీంతో ఆలయాలకు చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. సాయంత్రం దేవతా మూర్తులను పుష్పాలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన రథంపై ఆశీనులు కాగా భక్తులు హర హర మహాదేవా, గోవిందా గోవిందా నామస్మరణలతో కొలువుదీరిన స్వామి వారి రథాన్ని లాగుతూ భక్తి పారవశ్యంతో వైభోపితంగా నిర్వహించారు. శ్రీశ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీశ్రీ పక్కీరప్పస్వామి రథోత్సవ కార్యక్రమం క్కిక్కిరిసిన భక్త జనసంద్రం నడుమ కన్నుల పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా శ్రీశ్రీ రాలింగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి, శ్రీశ్రీ పక్కీరప్పస్వామి ఆలయ ధర్మకర్త ఉప్పర్లపల్లి సొసైటి చైర్మన్ అప్పా వేణుగోపాల్ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా జొన్నగిరి ఎస్సై మల్లికార్జున సిబ్బందితో గట్టి భందోబస్తు నిర్వహించారు.



# కన్నుల పండువగా.. శ్రీ దుర్గా భోగేశ్వరుడి కళ్యాణ మహోత్సవం

- భక్తులతో కిటకిటలాడిన ఆలయం
- స్వామివారిని దర్శించుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు దంపతులు
- బండలాగుడు పోటీలను ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**గడివేముల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త;**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గడివేముల మండలంలో వెలిసిన దక్షిణకాశీగా పేరొందిన దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారంనాడు భక్తులతో కిటకిలాడింది. సోమవారం వేకువజాము నుంచి భక్తులు పంచమ కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి దుర్గా సమేత భోగేశ్వరస్వామికి



పూజలు నిర్వహించారు. వేకువజామున మూడున్నర నుంచి 5;30 గంటల వరకు స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా ఋష్యశృంగమహర్షిని కళ్యాణ పెద్దగా ఆహ్వానించి ఆయన పర్యవేక్షణలో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కంది శ్రీనివాసులు దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు శ్యాంసుందర్ శర్మ ఆధ్వర రుయలో స్వామి వార్లకు మహాన్యాస పూర్వ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం నందికోల సేవతో కళ్యాణవరులకు..

• వివరాలు 2లో



# అన్నా క్యాంటీన్లో పేదలకు నాణ్యమైన ఆహారం

**: ఆత్మకూరు ఇంచార్జ్ కమిషనర్ ఆవుకు, ఓబులేష్**

**ఆత్మకూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



సోమవారం పట్టణం లోని అన్న క్యాంటీన్ ను టిడిపి ఆర్యవైశ్య నాయకులు కొప్పారపు రవిప్రసాద్, టిడిపి మైనార్టీ యువ నాయకులు కోయ హోటల్ మున్న, తో కలిసి మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ అవుకు, ఓబులేష్ అన్న కాంటీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కూలి చేసుకునే కుటుంబాలు ఆహారం కోసం అలమటించకూడదని ఉద్దేశంతో ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం సదుపాయాన్ని కల్పించడం జరిగింది అటువంటి అన్నా క్యాంటీన్లలో నిరుపేద ప్రజలకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని వడ్డిస్తున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు స్వయంగా మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ఆహార నాణ్యత సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తిమ్మప్పతాత రథోత్సవం



మంత్రాలయం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో శ్రీ తిమ్మప్పతాత రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ముందుగా శ్రీ తిమ్మప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రథోత్సవం నుంచి పూజలు నిర్వహించి అశేష జనుల మధ్య మంగళ వాయిద్యాలు, డప్పులు భీరప్పడోళ్లతో ఊరేగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నరసింహులు, పోలీశివ, పోలి వీరేష్, హనుమంతు, తిమ్మప్ప, శ్రీనివాసులు, రోగప్ప, బొజ్జప్ప, మేకల నారాయణ, నాగేష్, నర్సిరెడ్డి, లక్ష్మయ్య జెట్టి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

- ఘనంగా భీరప్పస్వామి దేవర పల్లకోత్సవం...

మండలంలోని చెట్నీహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ భీరలింగేశ్వరస్వామి దేవరను రెండో రోజు ఆలయ పూజార్ల ఆధ్వర్యంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా తెల్లవారుజామున చెట్నీహళ్లి గ్రామానికి చెందిన అల్లింగప్ప, పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన యాతగిరప్ప, ఎమ్మిగనూరు



మండలం మసీదుపురం గ్రామానికి చెందిన వన్నిశేరప్ప స్వామివార్ల కలిసి మూడు పల్లకీలు రాత్రి తుంగభద్ర నది నుంచి పల్లకీలు పారువేట ఉత్సవాలు నిర్వహించి గ్రామపురవీధులగుండా డోలు, సన్నాయి, మేళతాళాలు, నృత్యాలు, ఆట పాటలతో దేవాలయం వరకు పల్లకోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే కుంభోత్సవం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి మలిగె పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవరకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రెడ్ క్రాస్ వైద్య సేవలు చిరస్మరణీయమం



డోన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : డోన్ పట్టణంలో రెడ్ క్రాస్ వైద్య సేవలు చిరస్మరణీయమని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు సోమవారం పట్టణంలోని కొత్త బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అక్కడ ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ ద్వారా వచ్చిన ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్న రెడ్ క్రాస్ వైద్యులను అభినందించారు ప్రతి సంవత్సరం కొత్త బుగ్గలో నాలుగు రోజులు పాటు జరిగే కార్యక్రమంలో వచ్చిన భక్తులకు ఉచితంగా వైద్యం అందిస్తూ మందులను వారికి అందజేయడం చేస్తున్నారు ఇటువంటి సేవలను చేస్తున్న ఆర్.ఎం.పి డాక్టర్లను అభినందించారు అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను గురించి ప్రపంచ దేశాల్లో కూడా ప్రఖ్యాతిగాటించినటువంటి సంస్థని అని పేర్కొనడమైనది రెడ్ క్రాస్ చైర్మన్ వెంకటేశ్వర్లు లను మొహమ్మద్ రఫీ లను అభినందించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పి వెంకటస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్ పాల్గొన్నారు

## మానస సరోవర లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



రుద్రవరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరం అప్పనపల్లె ప్రధాన రహదారి సమీపంలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీమానస సరోవర లింగేశ్వరస్వామికి ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ గంధం వీరరాఘవరెడ్డి సోమ వారం ఘనంగా ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు కుటుంబసమేతంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా సోమవారం మానస సరోవర లింగేశ్వరస్వామికి కళ్యాణం, అభిషేక కార్యక్రమం ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. స్వామివారి కృప పొందేందుకు తమ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

## ఘనంగా చర్చి మహోత్సవ ప్రతిష్ట



చాగలమర్రి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మండలంలోని పెద్ద బోధనం గ్రామంలో సిఎస్ఐ పరిశుద్ధ స్టిఫెన్ చర్చి ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. నంద్యాల అధ్యక్ష ఖండం బిషప్ సంతోస్ ప్రసన్నరావు ప్రభు కీర్తనల మధ్య చర్చిని ప్రారంభించారు. ముందుగా చర్చివద్దకు చేరుకున్న బిషప్‌ను చర్చి పాస్టరేట్ రైట్ రెవ. రవీంద్రనాథ్, ఫాదర్‌లు, సంఘ పెద్దలు ఘనస్వాగతం పలికారు. గుడి ప్రదర్శన ఆరాధన కార్యక్రమంలో ప్రారంభించారు. అక్కడి భక్తులు పార్ధనల్లో పాల్గొన్నారు. ప్రతిఒక్కరు ప్రేమ, దయ కలిగి ఉండి శాంతియుత జీవనం దేవుని అరాధనలో గడపాలని అక్కడి వచ్చిన వారికి సందేశమిచ్చారు. అనంతరం బిషప్‌ను ఘనంగా సన్మానించారు. ఆళ్లగడ్డ డీనరీ చైర్మన్ ఐజాక్ ప్రసన్నకుమార్, సంఘపెద్దలు, మహిళలు, ప్రజలు పాల్గొనా న్నరు.

## దృష్టి ప్రోటల్‌పై మూడు రోజుల శిక్షణ



నంద్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి: నంద్యాల డిప్యూటి డిఈవో అఫీసు కాన్ఫరెన్స్ హాల్ నందు ఐడిఎస్ఎస్ స్కూల్ అసిస్టెంట్‌లకు ఐఈఆర్‌టీహెచ్ఐ, ఎంఆర్‌ల ఒక్కొక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి జనార్థన్‌రెడ్డి నంద్యాల డిప్యూటి డిఈవో శంకర్ ప్రసాద్‌లు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా డిఈవో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యతో అధునాతన విద్య విధానం అమలుచేయడానికి సమగ్ర శిక్షా రుపొందించిన దృష్టి ప్రోటల్ ప్రతిఒక్కరు నేర్చుకొని మీ మండలాల్లో అమలు చేసి జిల్లాను ప్రధమస్థానంలో ఉంచేలా ప్రతిఒక్కరు ప్రయత్నించాలన్నారు. డిప్యూటి డిఈవో మాట్లాడుతూ ఇప్పటి నుండి భవిత కేంద్రాల్లో ఐఈఆర్‌టీలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఐడిఎస్ఎస్ స్కూల్ అసిస్టెంట్‌లు సమగ్ర శిక్ష అందించిన ట్యాబ్‌ల యందు ప్రత్యేక అవసర పిల్లల హాజరు విద్యాబోధన చేయాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఐఈ జిల్లా సమన్వయకర్త జగన్‌మోహన్‌రెడ్డి, ఎఎంఓ మాధవిలత, అల్లెస్కో ప్రసన్నకుమార్, ఐఈ జిల్లా సహాయ సమన్వయకర్త శ్రీనివాసులు, ఐడిఎస్ఎస్ స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రాయలసీమ యూనివర్శిటికి అన్యాయం



కర్నూలు విద్య, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ రాయలసీమ యూనివర్శిటికి తీవ్ర అన్యాయం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్ కుమార్ అవేదన వ్యక్తం చేశారు. సోమవారం యూనివర్శిటిలో విలేఖరులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ యూనివర్శిటి ఏర్పడి దాదాపు 18 సంవత్సరాలు గడుస్తున్నా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోకుండా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉందన్నారు. ప్రభుత్వాలు మారిన వరి స్టిటి రూపురేఖలు మారడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో రాయలసీమ యూనివరి స్టిటి అభివృద్ధికి కేవలం 11.48 కోట్లు కేటాయించిందని ఈ నిధులు ఏమాత్రం సరిపోవని మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందికరంగా ఉంటుందని పరిశోధన రంగం కుంటుపడి పరిశోధన రంగ విద్యార్థుల ఆశల నిరాశలై యూనివర్శిటి విద్యకు ప్రమాదగడియలు దాపురించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే రాయలసీమ యూనివరి స్టిటిలో మౌలిక సదుపాయాల కల్పన మరియు పరిశోధన రంగం ప్రొత్సహించేందుకు 100 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్శిటి నాయకులు అలీ, రాజు, హారిష్, పాల్గొన్నారు.

## తక్కువ ప్రిమియం..ఎక్కువ బోనస్

- పోస్టల్ ఎస్‌పి అప్పలస్వామి



మహానంది, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: తక్కువ ప్రిమియంతో ఎక్కువ బోనస్ పొందే అవకాశం పోస్టల్ శాఖలో మాత్రమే ఉందని నంద్యాల పోస్టల్ సూపరింటెండెంట్ అప్పలస్వామి తెలిపారు. సోమ వారం తపాలా జీవిత భీమా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ప్రజలకు జీవిత భీమా పథకంపై అవగాహన కల్పించారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ పి మాట్లాడుతూ డిగ్రీ చదివిన వారికి కూడపోస్టల్ లైఫ్ ఇన్సురెన్సు పథకం వర్తిస్తుందన్నారు. ఎటువంటి జీఎస్టీ లేదని అన్‌లైన్‌లో చెల్లించే విధానం ఉందన్నారు. ఏఎస్పీ సత్య నారాయణ, గౌరి శంకర్, రమేష్ బాబు, ఎంఓలు నరసింహా, శేషిరెడ్డి, బిపిఎంలు పాల్గొన్నారు.

## ప్యాపిలిలో బటర్ ఫ్లై లైట్ల ప్రారంభం



ప్యాపిలి, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త : ప్యాపిలి పట్టణంలో ఈ నెల18న బటర్ ఫ్లై, ఎల్ఈడి లైట్లను ప్రారంభిస్తున్నట్లు ఉపసర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పంచాయతీకి వైసిపి ప్రభుత్వంలో మంజూరు చేసి నసిఎస్ఆర్ నిధులు ఉన్నాయని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కొరకు బటర్ ఫ్లై, ఎల్ఈడి లైట్ల ఏర్పాటుకు వినియోగించాలని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సూచించారని తెలిపారు. సిఎస్ఆర్ నిధులను బటర్ ఫ్లై, ఎల్ఈడి లైట్ల ఏర్పాటుకు మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేసినందుకు ఆర్థిక శాఖ మాజీ బుగ్గన రాజారెడ్డి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కి గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు, ఈనెల 18న పంచాయతీ సర్పంచ్ చెవిటి లక్ష్మీదేవి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులు, పూజారి శీను, నిజాముద్దీన్, శీను వార్డ్ సభ్యులు పాల్గొన్నారు..

## శ్రీకృష్ణదేవరాయల వారి 556వ జయంతి ఉత్సవాలు



కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: కర్నూలు నగరబలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయుల వారి 556వ జయంతి ఉత్సవాలు స్థానిక ధర్నాచౌక్ వద్ద గల శ్రీకృష్ణదేవరాయ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. రాయల వారి విగ్రహానికి సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రవికుమార్, కార్పొరేటర్ సాంబశివరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా సురేష్, సంఘ పెద్దలు రైస్‌మిల్లు వెంకటేశ్వర్లు, డా.కుళాయప్ప, రిటైర్డు ఎసీ్ప ఐ వెంకటేష్, బాలరాజు, భాస్కర్‌బాబు, చలపతి, నందికోట్కూరు రామిరెడ్డిలు గజమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. జై శ్రీకృష్ణదేవరాయ అని నినదిస్తు ప్రతిసంవత్సరం ఫిబ్రవరి 16న శ్రీకృష్ణదేవరాయల జయంతి ఉత్సవం, ఆగష్టు 7 శ్రీకృష్ణదేవరాయ పట్టాభిషేక మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నినదించారు. సంఘం ప్రధాన సలహాదారులు విజయ్‌భాస్కర్, సోమశేఖర్‌లు మాట్లాడుతూ పుట్టపర్తి నుండి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన పిన్నవయసు రాలైన మహిళ పల్లె సింధూరరెడ్డి అసెంబ్లీలో శ్రీకృష్ణదేవరాయల జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రస్తావించడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి ప్రకాష్‌బాబు, ఉపాధ్యక్షులు సహదేవుడు, రామిరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, శైలేష్, అమర్నాథ్, శేషు, కత్వ సంస్థ అధ్యక్షకార్యదర్శులు రాజశేఖర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## క్వాంటం టెక్నాలజీ.. మూడు ప్రధాన స్థంభాలపై అధారపడి ఉంది..!

- రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్



కర్నూలు విద్య, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: క్యాంటం టెక్నాలజీ మూడు ప్రధాన స్థంభాలపై అధారపడి ఉందని రాయలసీమ విశ్వవిద్యాలయ మరియు క్లస్టర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ వెంకట బసవరావు పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా కర్నూలులో రాయలసీమ విశ్వవిద్యాలయ, క్లస్టర్ విశ్వవిద్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో క్యాంటం టెక్నాలజీపై వారం రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వైస్ ఛాన్సులర్ మాట్లాడుతూ క్వాంటం కంపూటరింగ్, క్వాంటం కమ్యూనికేషన్ సెన్సింగ్ మరియు మెటీరియల్స్ ఈకార్యక్రమం అధ్యాపకులకు క్వాంటం టెక్నాలజీలో సైద్ధాంతిక ప్రయోగాత్మక అంశాలపై శిక్షణను అందిస్తుందన్నారు. రాయలసీమ యూనివరి స్టిటి బి విజయ్‌కుమార్ నాయుడు మాట్లాడుతూ క్వాంటం టెక్నాలజీలో పరిశ్రమ మరియు అకాడమియ మధ్య సహకారాన్ని పెంచడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి తీసుకుంటున్న చొరవను కొనియాడారు. ఈకార్యక్రమంలో రాయలసీమ యూనివర్శిటి ప్రిన్సిపాల్ ఆచార్య సివి విశ్వనాథ్‌రెడ్డి, ప్రొఫెసర్‌లు సుందరానంద్, ఎం పద్మావతి, ఆర్ భరత్‌కుమార్, డా.వై రఘునాద్‌రెడ్డి, డా.మహమ్మద్ వాహిజ్, డా.హెచ్ అక్తర్ బాను, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె వెంకటరెడ్డి, జీడిసి ఫర్ మెన్ ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి, నాగరాజు శెట్టి, జీవి స్వర్ణలత, డా.నరేంద్రబాబు, హెచ్ మణికంత పాల్గొన్నారు.

## హోరెత్తించిన బండలాగుడు పోటీలు



బండిఆత్మకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బండిఆత్మకూరు మండలంలోని ఓంకారం, శివనంది కదమలకాల్వ కృష్ణానంది క్షేత్రాల్లో రైతన్నల కోసం నిర్వహించిన రైతు సంబరాలను వీక్షించానికి చుట్టుపక్కల మండలాల నుండి రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కృషా ్ణనంది క్షేత్రంలో నాలుగు పండ్ల విభాగంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈపోటీలను టీడీపీ మండల కన్వీనర్ లాయర్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. హోరాహోరిగా జరిగిన బండలాగుడు పోటీల్లో మూడు క్షేత్రాల్లో హోరెత్తించాయి. శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలు నిర వ్హించడం ఆనందంగా ఉందని రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. వివిధ క్యాటగిరిల్లో గెలుపొందిన వృషభరాజముల జతలకు బహుమతులు ప్రధానం చేశారు. శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు చిట్టిబొట్ల భరత్‌ధ్వాజ శర్మ, చలమయ్య, బాలుడు, రామకృష్ణ, శ్రీనివాసులు, శ్రీనివాసులు, ఓంకారం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, అల్లె ఈశ్వర్‌రెడ్డి, సోమశేఖర్‌గౌడ్, సుమన్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు రైతన్నలు పాల్గొన్నారు.

## ఓంకార క్షేత్రంలో నందివాహనంపై గ్రామోత్సవం



బండిఆత్మకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నల్లమల అడవుల్లో ఓంకారనాదంతో దద్దరిల్లాయి. మండలంలోని గుండ్ల బ్రహ్మేశ్వరం, ఓంకారం, శివనంది, కృష్ణనంది వంటి శైవ క్షేత్రాల్లో ఆదివారం రాత్రి జాగరణ చేసి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అర్ధరాత్రి జరిగిన స్వామివారి కళ్యాణాన్ని తిలకించి భక్తులకు పునీతులయ్యారు. స్వామివార్ల కళ్యాణమహోత్సవం అయా క్షేత్రాల చైర్మన్‌లు అధికారుల భక్తుల సమక్షంలో అత్యంత వైభవపేతంగా జరిగాయి. ఓంకార క్షేత్రంలో కళ్యాణం అనంతరం సోమవారం సాయంత్రం నందివాహనంపై శ్రీగంగ ఉమా సమేత సిద్దేశ్వరస్వామివార్లు గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నందివాహనంపై జరిగిన గ్రామోత్సవంలో స్వామివార్లను చూసి భక్తులు తరించారు. మండలంలోని శైవక్షేత్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ మందజావలి ఆధ్వర్యంలో పాణ్యం సిఐ కిరణ్‌కుమార్ రెడ్డి, ఎస్ఐ జగన్‌మోహన్‌ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే జాగరణ సమయం రాత్రి వేళల్లో దోమలబెడద నివారణకు అయా గ్రామాల సర్పంచ్‌లు ఫాగింగ్ చేయడంతో భక్తులు ఊపిరిపీల్చుకున్నారు. అలాగే విద్యుత్‌శాఖ అధికారులు కూడ ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవడం విశేషం, ఏది ఏమైనా మండలంలోని శైవక్షేత్రాల్లో అయా క్షేత్రాల చైర్మన్‌లు, దేవాదాయశాఖ అధికారులు పలు శాఖలకు చెందిన అధికారులు జాగ్రత్తలు తీసుకోవడంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎలాంటి అటంకాలు లేకుండా భక్తులు స్వామివార్లను దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

## రెండురోజులుగా.. దర్శనానికి నోచుకొని నల్లగట్ల శివాలయం..!



ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ మండల పరిధిలోని నల్లగట్ల గ్రామ శివాలయం సోమవారం పండుగ పూట కూడ భక్తులకు దర్శనం లేకుండా మూసివేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయలన్ని తెల్లవారుజాము నుండే భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అయితే నల్లగట్ల గ్రామ శివాలయం గత రెండు రోజులుగా మూతపడడంతో భక్తులు తెల్లవారుజామున ఆలయం గేటు వద్ద ధీపాలు వెలిగించి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసుకున్నారు. ఆలయ పూజారి వీరయ్య శివరాత్రి అయినప్పటికి దేవాలయ తలుపులు తీయకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనేపధ్యంలో దేవాలయం వద్దకు వచ్చిన పూజారిని కుమారుడితో భక్తులు, ప్రజలు వాగ్వావాదానికి దిగారు. విషయం తెలుసుకున్న ఆలయ ఈవో సాయిజయ చంద్రారెడ్డి ఆలయం వద్దకు వచ్చి భక్తులు తలుపులు తెరిపించారు. ఆయన పోయిన వెంటనే ఆలయ పూజారి ఆలయ తలుపులు మూసివేసి వెళ్లిపోయారు. సోమవారం ఆలయంలో శివపార్వతుల కళ్యానం కూడ చేయలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయానికి 20 ఎకరాల మాన్యం భూమి ఉన్నప్పటికి దేవునికి పండగపూట పూజలు చేయకపోవడంతో వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తామని గ్రామస్థులు తెలిపారు.

## భూములు మటు(మాయం)..!

(మొదటి పేజీ తరువాయి ) : భూములు అన్యాక్రాంతం..! కోట్ల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతుంటే సంబంధించిన అధికారుల సైతం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారులకు మునిసిపల్ అధికారులకు ముడుపులు ముట్టడంతోనే దగ్గర ఉండి స్థలాలను నేతలకు కట్టబెడుతున్నారని చర్చించుకుంటున్నారు స్థానికులు. ఎమ్మిగనూరులో ఉద్రిక్తత..!ఎమ్మిగనూరులో సోమవారం ఉద్రిక్తత నెలకొంది. స్థానిక శ్రీ కోతుల బావి ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలోని దేవుళ్ల విగ్రహాలను అధికారులు తొలగించడంపై భక్తులు, హిందూ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అక్రమంగా విగ్రహాలు తొలగిస్తున్నారని ఆరోపిస్తూ ఖిమున్సిపల్ కమిషనర్ డౌన్ డౌన్‌ఖి అంటూ నినాదాలు చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అధికారులు, పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపాలిటీ స్థలంలో రాత్రికి రాత్రే విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల ఆ స్థలంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మాత్రమే తోలగించి.. కోతుల బావి దేవాలయం కు కేటాయించిన స్థలం ఎంత వరకు ఉందో అంత వదిలేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

## కన్నుల పండువగా.. శ్రీ దుర్గా భోగేశ్వరుడి కళ్యాణ మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి ) : నంది వాహనోత్సవం నిర్వహించారు. ఆలయానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అతిథి మర్యాదలతో శాలువాతో సత్కరించి ఆలయ జ్ఞాపికను అందజేశారు. శ్రీ దుర్గా భోగేశ్వర దర్శనార్థం వచ్చిన భక్తాదులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన సౌకర్యాలు కల్పించారు. పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేముల ఎస్ఐ సీసీ నాగార్జునరెడ్డి పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**- బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

మండలంలోని గడిగరేవుల గ్రామంలోని భోగేశ్వరంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వృషభరాజుల బండలాగుడు పోటీలకు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది రమణ, పాణ్యం సీఐ కిరణ్కుఉమార్‌రెడ్డి, గడివేముల ఎస్ఐ సీసీ నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

**- కూటమి ప్రభుత్వంలో రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం**

**- నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

కూటమి ప్రభుత్వం రాయలసీమను రతనాల సీమగా చేస్తామని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంలో శీతాకాల సమావేశంలో బడ్జెట్ కేటాయింపు సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి 3,32,205 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం, మౌలిక సదుపాయాల కోసం 53 వేల 915 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం గత ఏడాది 2 వేల కోట్లు బడ్జెట్ కేటాయించిందని గుర్తు చేశారు. ఈ ఏడాది పేద ప్రజల గృహాలు లేని ప్రతిఒక్కరికీ గృహాలు నిర్మించుకోవడానికి కూటమి ప్రభుత్వం 6357 కోట్లు బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం గత ఏడాది 41 వేల కోట్లు కేటాయించగా, ఈ ఏడాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం 91 వేల కోట్లతో బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. వ్యవసాయ అనుసంధానం కోసం 13958 కోట్లు కేటాయించిందన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మన కూటమి ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమానికి, పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలియజేశారు.

## కన్నుల పండువగా.. శ్రీశైల మల్లన్న రథోత్సవం..!

(మొదటి పేజీ తరువాయి ) : కొబ్బరికాయలు, కుంభం (అన్నం రాసి) సాత్విక బలిగా సమర్పించడం జరిగింది. తరువాత శ్రీ స్వామి అమ్మవార్లను రథం పైకి వేంచేపు చేయించి రథోత్సవం జరిపించారు. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. రథోత్సవాన్ని పురస్కరించుకొని బంతి, చామంతి,గులాబీలు, కాగడాలు, కనకాంబరాలు, చాందిని,తదితర 11 రకాల పుష్పాలతో రథాన్ని అలంకరించడం జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ,జిల్లా ఎస్పీ సునీల్ శరన్ ,ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి.రమేష్ నాయుడు,శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, మండలి సభ్యులు, అధికారులు,అర్చక స్వాములు, భక్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్త జన సందోహం నడుమ మల్లన్న తెప్పోత్సవం: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రాత్రి 8 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లకు తెప్పోత్సవం నిర్వహించడం జరిగింది. ఆలయ పుష్కరిని వద్ద ఈ తేపోత్సవ కార్యక్రమం జరిపారు. ఈ తెప్పోత్సవ కార్యక్రమంలో ముందుగా ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను షోడ శోపచారపజల నిర్వహించబడ్డాయి. తరువాత ఉత్సవమూర్తులను ఆలయ రాజగోపురము నుండి పుష్పాలంకృత పల్లకిలో ఊరేగింపుగా తోడుకొని వచ్చి పుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలు నిర్వహించారు. తరువాత మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రాలతో ఎంతో శాస్త్రకంగా ఈ తెప్పోత్సవం జరిగింది. కాగా వివిధ రకాల పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకరణతో విద్యుత్ దీపాలంకరణతో ఈ తెప్ప ఎంతో కళాత్మకంగా రూపొందించబడింది. తెప్పోత్సవాన్ని దర్శించుకోవడం వలన శ్రేయస్సు కలుగుతుంది, శత్రు బాధలు తొలగిపోతాయి,కోర్కెలు నెరవేరుతాయి, ముఖ్యముగా సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయి.

## బండలాగుడు పోటీల విజేతలకు బహుమతులు పంపిణి

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలో శ్రీగుండు మల్లేశ్వరస్వామి ప్రాంగణంలో సోమవారం జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బండలాగుడు పోటీల్లో గెలుపొందిన ఎడ్ల యజమానులకు ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు పంపిణి చేశారు. గెలుపొందిన ఎడ్ల యజమానుల వివరాలు మొదటి బహుమతి రూ.30 వేలు 3,300 అడుగులు లాగి మొదటి బహుమతి జిఏహెచ్‌రెడ్డి అక్కంపల్లి గ్రామానికి చెందిన వారుదక్కించుకున్నారు. రెండవ బహుమతి దొర్నిపాడు గ్రామానికి బత్తుల మనోహార్ యాదవ్ ఎడ్ల జత 3062 అడుగులు లాగి రూ.20 వేలు దక్కించుకున్నారు. మూడవబహుమతిగా అనంతపురం జిల్లా పెద ఒడుగూరు మండలం లక్ష్మంపల్లె గ్రామానికి గుడూరు శివారెడ్డి ఎద్దులు 2662 అడుగులు లాగి రూ.10 వేలు దక్కించుకున్నాయి. కొలిమిగుండ్ల మండలం ఉప్పలూరు గ్రామానికి చెందిన శనివారపు వెంకటకృష్ణారెడ్డి ఎద్దులు 2641 అడుగులు లాగి రూ.5 వేలు పొంది నాల్గవ బహుమతి సాధించాయి. యల్లనూరు మండలం తిమ్మంపల్లి గ్రామానికి అరవీటి కుమార్ వృషభాలు 2100 అడుగులు లాగి రూ.2500లు ఐదవ బహుమతి సాధించాయి. ఈఎడ్ల పోటీలకు మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వీక్షించారు. వచ్చిన వారందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

- శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు



బేతంచెర్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అర ్ధరాత్రి వరకు శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. అనంతరం సోమవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అయా ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు. శ్రీముచ్చట్ల మల్లిఖార్జునస్వామి ఆలయంలో వేదపండితులు నరేష్, ఆలయ నిర్వాహకులు అర్చకులు పుల ్లయ్యశర్మ లోక కళాయణార్ధనం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ తంతును భక్తులకు కనువిందుచేశారు. అర్ధరాత్రి 12 గంటల వరకు స్వామివారి లింగోద్భవ కార్యక్రమం తలికించేందుకు భక్తులు ఓం.నవాశివాయ పంచాక్ష మంత్రాన్ని స్మరిసు ్త భక్తపరవశంలో మునిగిపోయారు. అలాగే బుగ్గానిపల్లె బ్రహ్మసూత్ర నాగలింగేశ్వరస్వామి ఆలయం వద్ద నిర్వాహకులు శేషఫణి గ్రామంలోని యువకులు స్వామివారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా పెద్దల సమక్షంలో నిర్వహించారు. పలువురు భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుని అభిషేకాలు నిర్వహించారు. అయా ఆలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే కాలక్షేపం కోసం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## శ్రీకృష్ణదేవరాయల పాలన తరతరాలకు ఆదర్శనీయం



బేతంచెర్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: రామరాయలు హరి హర బుక్కరాయలు ఆధ్వర్యంలో మొదలైన విజయనగర సామ్రాజ్య పాలనలో శ్రీకృష్ణదేవరాయలు పాలించిన కాలం తర తరాల పాలకులకు ఆదర్శనీయమని బలిజ సంఘీయులు అన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర ్బంగా సోమవారం స్థానిక బస్టాండ్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు అన్నిరంగాలకు సమపాలల్లో ప్రాధాన్యత ఇచ్చి తాను పాలించిన 20 సంవత ్సరాలను చిరస్మరణీయమైన పాలన అందించారని కొనియాడారు. మజ్జిగ పంపిణి చేయడం జరిగింది. అయా కార్యక్రమంలో నాగమోహన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, హరికృష్ణ, మధు పాల్గొన్నారు.

## రుద్రవరం చేరిన నారసింహుని పల్లకీ

రుద్రవరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: అహోబిల లక్ష్మీనరసింహాస్వామి పార్వేట పల్లకీ సోమవారం రుద్రవరం గ్రామం చేరుకుంది. ఈసందర ్బంగా స్వామివారి పల్లకీ తువ్వపల్లె గ్రామం నుండి రు ద్రవర సమీప గ్రామంలోకి రాగానే గ్రామంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వామివారి పల్లకీకి మేళతాళాలతో ఎదురేగి స్వామివారికి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలోకి అంగరంగవైభవంగా ఆహ్వానించారు. ఎస్ఐ జయప్ప పోలీస్‌బందోబస్తు నిర్వహించారు.

## శ్రీగిరి క్షేత్రంలో వైభవంగా కామేశ్వరీ..పరమేశ్వరుల కళ్యాణం



**ఆస్పరి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పురస్కారించుకొని మూడు రోజుల పాటు జరిగే శ్రీపంచలింగేశ్వరస్వామి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండలో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీపంచలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వాహికులు శ్రీనివాసనాయన, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం కామేశ్వరీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా వేదపండితులు రాజుస్వామి, సంతోష్‌స్వామి,బాలాజిస్వామి, అనిల్ స్వామి, నరసింహామూర్తిస్వామి లు వేదమంత్రాలతో జరిపించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో జ్యోతులు వెలిగించారు. అనంతరం స్వామివారి ఆలయంలో 4 గంటలకు గంగపూజ, గురుబిడ్డలకు కంకణాధారణ నిర్వహించారు. ఉదయం 6గంటలకు రుద్రహోమం, పుష్పాభిషేకం, ఆకులపూజ, మహా మంగళహారతి నిర్వహించి 11.15 ని.మేషలగ్నం నందు శ్రీకామేశ్వరీ పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా జరిపించారు. 12.30 కి చిగిలి గ్రామానికి చెందిన నాగలింగ స్వామి, శంకరయ్యస్వాములు వీరభద్ర వేషాధరణ వేయడంతో భక్తులు, చిన్నారులను ఆకట్టుకుంది. మధ్యాహ్నం 2 గంటలకు భక్తుల చేత గండాదీపం, 6 గంటలకు అంబలి ప్రసాదం అంధించారు. సాయంత్రం 4 గంటలకు కామేశ్వరీ సహిత పంచలింగేశ్వరస్వామిఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఆశీనులు కాగా గంధంతో పల్లకి నందికోలు సేవ మధ్య బసవేశ్వరుడుని ఊరేగింపును నిర్వహించారు. ఈ గంధం ఉత్సవంలో శ్రీనివాస నాయన రమాదేవి దంపతులను భక్తులు గ్రంధంతో ముంచెత్తారు. రాత్రి 8 గంటలకు స్వామివారికి ఉయ్యాల సేవ, 9 గంటలకు గొల్ల లక్ష్మన్న యాదవ్ చిగలి వారి ఆధ్వర్యంలో ధుర్యోధన మహిసభ నాటక ప్రదర్శన నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం తిలకించేందుకు చుట్టుప్రక్కల గ్రామాలైన చిగిలి, చిరుమాన్‌దొడ్డి, నగరూర్, హాలిగేర, తంగరడోణ, ఆస్పరి, శంకరబండ తదితర గ్రామాలతో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు తరలి వచ్చి



శివపార్వతుల శళ్యాణం తిలకించారు.

**కళ్యాణ మహోత్సవంలో ఆలూరు ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి:** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరిక్షేత్రంలో వెలసిన శ్రీపంచలింగేశ్వరస్వామి ఉత్సవాలలో ఆలూరు ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకొని సాఆ్వమి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ వెంకటేష్, ఎంపిటిసి లక్ష్మి, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ సొసైటి చైర్మన్ గోవర్ధన్, పాండురాజన్నగౌడ్, వెంకటేష్, కౌలుట్ల పెద్దలు తలారి భీమన్న, గురూజీ, నాగయ్య, వెంకటేష్, వీరేష్, సుధ, నాగరాజు, తిక్కయ్య, రంగన్న, తలారి సూరి, మూకన్న, దాసు, రవిచంద్ర, రవీంద్రబాబు, బాస్కర్, ధర్మరాజు, మూర్తి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### లక్కసాగరంలో వైభవంగా శివపార్వతుల కల్యాణవేడుకలు



**క్రిష్ణగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిదిలోని లక్కసాగరం గ్రామంలో సోమవారం రోజు శివపార్వతుల కల్యాణోత్స వ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శివయ్యకు, పార్వతి దేవికి ఆలయ కమిటీ ధర్మ కర్తలు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, రామకృష్ణారెడ్డిలు సతీసమేతంగా ఆలయానికి చేరుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. వేదపండితులు మంత్రోచ్ఛరణ నడుమ మంగళవాయిద్యాలతో భక్తుల కరకరధ్వానాల మధ్యన ఉదయం 8గంటల సమయాన వైభవంగా కల్యాణ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.కల్యాణం అనంతరం ప్రబోత్సవం నిర్వహించారు.సాయింత్రం 4.30 గంటల తరువాత రథోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమంను కావించారు. గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### గంజహళ్లి ఉరుసుకు ఎంపీ నాగరాజుకు ఆహ్వానం



**గోనెగండ్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన బడేసాహెబ్ స్వామి వారి ఉరుసు మహోత్సవంకు కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజును గంజహిళ్లి దర్గా ఫీఠాధిపతులు స్వామి వారి ముని మనవళ్ల ముద్దగోలుస్వామి ,పూలబాషాస్వామి సోమవారం ఆహ్వాన పత్రికి ఇచ్చి స్వామి వారి ఉరుసు మహోత్సవంకు రావాలని సాధరణంగా ఆహ్వానించారు.స్వామి వారు ఉరుసు ఈ నెల 22న గంధం,23న ఉరుసు,24న జియారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, ఏపీయూడబ్ల్యుజే తాలుకా ఉపాధ్యాక్షుడు కట్టుబడి ఖలీల్‌బాషా పాల్గొన్నారు.

### తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జిలతో వీఆర్వోల నిరసన



**వెల్దుర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వెల్దుర్తి తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం లంచ్‌అవర్‌లో వీఆర్వోలు నల్లబా డ్జీలు పెట్టుకొని నిరసన వ్యక్తంచేశారు. వీఆర్వోల సంఘం మండల నాయకులు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు తమను టార్గెట్ చేయడంతో పనిఒత్తిడితో తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు.దీంతో ఇటీవలె పెండేకల్ వీఆర్వో మరణించా దన్నారు.ఇలా తమ వీఆర్వోలు పనిఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వీఆర్వోల సంఘం నాయకులు బి.వి.రమణారెడ్డి, మౌలాలి, యల్లక్రిష్ణ, పద్మ, క్రిష్ణమూర్తి, మద్దిలేటిస్వామి పాల్గొన్నారు.

### బ్రహ్మగుండంలో బలిహారణం..పూజలు

**– రథోత్సవానికి సిద్ధమవుతున్న రథం..**



**వెల్దుర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలో సోమవారం బలిహారణం పూజలు సిఎఫ్ఓ టి.హనుమంతరావు, ఆలయ ఇఓ ంజనేయులు, గ్రామపెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయంలో గణపతిపూజ, మంటపారాధన, బలిహారణం పూజలను వేదపండితుల మంత్రాల నడుమ నిర్వహించారు.బలిహారంతో పాటు ఉత్సవ మూర్తులకు వారు ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు బ్రహ్మేశ్వరస్వామి, గంగాదేవి, గౌరిదేవి అమ్మవార్లకు పూజలు చేశారు.వారు ఆయకట్లవారితో కలిసి శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈనెల18న బుధవారం సాయంత్రం 6.18 నిమిషాలకు జరిగే రథోత్సవానికి ఏర్పాట్లు చేశారు.వెల్దుర్తి సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో, వెల్దుర్తి ఎసై ్స నరేష్ పర్యవేక్షణలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు,రెవెన్యూ సిబ్బంది, గ్రామసేవకులు, ఆలయ సిబ్బంది మద్దిలేటి పాల్గొన్నారు.

### పేదలకు దుప్పట్లు, నిత్యావసర వస్తువులు పంపిణి



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తః** ఏపీ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా పేదలకు దుప్పట్లు, నిత్యావసర వస్తువులు పంపిణి చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ప్యాపిలి ప్రసాద్ ఆధ్వర్యంలో విశ్రాంత కోర్టు ఉద్యోగి స్వర్గీయ ప్యాపిలి మద్దిలేటి స్వామి జ్ఞాపకార్థంగా పంపిణి కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా అపుస్మా సంఘం ఆళ్లగడ్డ అధ్యక్షుడు అమీర్ బాషా హాజరయి మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యవారిధిగా ఉండే జర్నలిస్టులు ఈవిధంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు ఎ శ్రీనివాసులు, ఎం ఖాదర్ బాష, కిరణ్, రాజా, శ్యాంకుమార్, శేఖర్, డిడి బాష, రమణ, రవిచంద్ర పాల్గొన్నారు.

### విద్యార్థులు చదువులో రాణించాలి

**: టీడీపీ తెలుగు యువత మండలాధ్యక్షులు బకాడి వీరేష్ : విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌ల పంపిణీ**



**హొళగుంద, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త;** విద్యార్థులు చదువులో రాణించాలని టీడీపీ తెలుగు యువత మండలాధ్యక్షులు బకాడి వీరేష్ పిలుపునిచ్చారు. మండలకేంద్రమైన హొళగుందలోని జూనియర్ కళాశాలలో సోమవారం తెలుగు యువత మండలాధ్యక్షులు బకాడి వీరేష్ విద్యార్థులకు 350 పరీక్షా ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని పది పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి సహాయ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ డా.తిప్పయ్య, ఎండీహళ్లి సర్పంచ్ సుధాకర , టీడీపీ యువ నాయుడు ఈబీజీ రాజేంద్రగౌడ్, రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కేఎండీ ఆదాం మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.. మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్, వందవాగిలి సర్పంచ్ శేషన్న, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షులు ముల్లా మోయిన్, బీజేపీ సొసైటీ మెంబర్ ప్రసాద్, యువనేత లబ్‌గిరి, టీడీపీ యువ నాయుడు ఈబీజీ భువనేష్‌గౌడ్, టీడీపీ వెంకటేష్, టీడీపీ రామంజి, ఐడీటీపీ మండలాధ్యక్షులు నాగేంద్ర, మల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.

**ANDHRA PRADESH STATE WAQF BOARD**
4th Floor, Imdad Ghar, Opp. Head Post Office, Kaleswararao Market, Vijayawada-1
F.No.06/KNL/M/2020 **NOTIFICATION** Date: 10-02-2026

The Waqf institution namely Mosque known as Fort Masjid situated at Lakshmipuramu Village, Kallur Mandal, Kurnool District is having attached property Sy.No. 1 to an extent of Ac.43.12 cents, Sy.No.69 to an extent of Ac.33.15 cents, Sy.No.227 to an extent of Ac.101.35, Sy.No.674 to an extent of Ac.10.46, Sy.No.676 to an extent of Ac.17.73 cents and Sy.No.738 to an extent of Ac.12.32 cents are notified Waqf got Published in A.P. Gazette No.43-A, Part-II, Dated: 24-10-1963 at Serial No.3040 on page Nos. 18 & 19 under the Towliath of (1) Mulla Minulla Saheb and (2). Mulla Masoom Saheb. After demise of Sri Mulla Minulla Saheb one of the notified Mutawalli, the Board has recognize Sri Shaik Mohammed Hameedullah alias S Hameedullah Qasmi S/o. S.Usman as Mutawalli U/sec.42 of the Act and he also expired on 21-05-2025.

A representation was received from Smt Shek Umme Habeeba W/o late Shaik Mohammed Hameedullah alias S Hameedullah Qasmi with a request to recognize her as Mutawallia in place of demised husband to the subject institution and its attached properties.

Therefore, any person having claims / objections if any, may file before this office along with documentary evidence in respect of recognization of Smt Shek Umme Habeeba W/o late Shaik Mohammed Hameedullah alias S Hameedullah Qasmi, R/o. Lakshmipuram (V), Kallur (M), Kurnool as Mutawalli for Mosque known as Fort Masjid situated at Lakshmipuramu Village, Kallur Mandal, Kurnool District and its attached properties U/sec.42 of UWMEED Act, 1995 as amended by the Waqf (Amendment) Act, 2025 in place of her deceased husband late Shaik Mohammed Hameedullah alias S Hameedullah Qasmi, Mutawalli of the subject institution within a period of (15) days from the date of publication of this notification, otherwise the matter will be decided on merits on the basis of the documents available on record.

- Chief Executive Officer

### రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**: 11 సంఖ్యల గల ఐడి కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలు ఏఓ**

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరధిలోని గుడికల్ గ్రామంలో సూపర్ చెక్ రికార్డ్స్ ఈ రబీ సీజన్లో రైతులు పంటలు వేశారా లేదా వాటిని వ్యవసాయ అధికారి శివ శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ముఖ్యంగా సూపర్ చెక్ రికార్డ్స్ లో బాగంగా మొక్కజొన్న వేరుశనగ పంటలను పరిశీలించామని ఎమ్మిగనూరు మండలంలో దాదాపు 2758 రైతులు పీఎం కిసాన్ పథకం తీసుకుంటూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోలేదు, కావున ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే నెక్స్ట్ ఇన్స్టాల్మెంట్ అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మరియు రాబోయే రోజుల్లో వచ్చే ఖరీఫ్ సీజన్ యూరియా మరియు ఎరువులు ఇవ్వబడతాయిన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులకు, యూరియా, ఎరువులు కూడా ఇవ్వబడవు. ఈ విశిష్ట సంఖ్య గల ఐడి కార్డు లేకపోతే రైతులకు ప్రభుత్వ పథకాలు ఏమి వర్తించవు కావున మన మండలంలో ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు ఉంటే వెంటనే మీ సమీప రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి కచ్చితంగా ఈనెల 28వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వీరి వెంట అగ్రికల్చర్ అసిస్టెంట్ హిమబిందు, గ్రామంలో లోని రైతులు పాల్గొన్నారు.

### నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్తలి :** పాలకవీటి విజయకుమార్ నాయి బ్రాహ్మణులు నిర్వహించే హెయిర్ కటింగ్ సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.50కోట్లు కేటాయించడం హర్షణీ యమని నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ తెలిపారు. సోమవారం ఉదయంజరిగిన పత్రికవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,సాధారణ ఎన్నికల సందర్భంగా నాయిబ్రాహ్మణులకు ఇచ్చినహామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.

### ప్రభుత్వమే శ్రీకృష్ణదేవరాయ జయంతిని నిర్వహించాలి



**ఆదోని, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ప్రభుత్వమే శ్రీ కృష్ణదేవరాయ జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలని ఆదోని బలిజ సంఘం అధ్యక్షుడు దశరథ రాముడు కోరారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయ 556 వ జయంతి సందర్భంగా మున్సిపల్‌కార్యాలయంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాల వేసి వేడుకలను జరుపుకున్నారు. వేడుకలకు సంఘ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు రాయలవారి ఆదిశేషు, కడిమెట్ల ఈరన్న, చంద్రశేఖర్, లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయ చక్రవర్తి దక్షిణభారతదేశ రాజ్యంలో 20 ఏళ్లుగా పరిపాలించి, ఎన్నోశాశ్వత పనులు చేపట్టారన్నారు. సాహిత్యానికి, కళలకు, తెలుగు భాషకు ప్రాముఖ్యత ఇచ్చి కవులను పోషించిన గొప్ప పరిపాల నాధ్యక్షుడని కొనియాడారు. ప్రతియేట శ్రీ కృష్ణదేవరాయ జయంతి వేడుకలను ప్రభుత్వం జరిపేందుకు ఉత్తర్వులను విడుదల చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని మహిళల ఆసుపత్రిలో బాలింతలకు, గర్భిణులకు ఆపిల్ పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కడిమెట్ల రామకృష్ణ, యూత్ అధ్యక్షుడు వీరజ్ రాయల్,గౌరవ అధ్యక్షుడు బసవరాజు, కడిమెట్ల ఆంజనేయులు, కడిమెట్ల రాధాకృష్ణ, సింగినమల నాగార్జున,మద్దిలేటి,రేణువర్మ,గుండా మోహన్, కాలగ్గరి విరుపాక్షి, శ్రీకాంత్, కాల గగ్గరి శేఖర్, నామాలి వీరేశ్, నామాలి నాగరాజు, క్రాంతి నగర్ నాగార్జున, ఎచ్ ఎస్ నాగరాజు,అజయ్,రవి,రంగస్వామి,శివ పాల్గొన్నారు.

### కమణీయంశ్రీ కాశీవిశ్వనాథుని రథోత్సవం



**తంగెడంచ (జూపాడుబంగ్లా), ఫిబ్రవరి 16 , ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం తంగెడంచ గ్రామంలో వెలసిన శ్రీ కాశీవిశ్వనాథ స్వామి రథోత్సవం సోమవారం సాయంత్రం కమణీయంగా సాగింది. ఆదివారం అర్ధరాత్రి లింగోద్భావం అనంతరం స్వామివారి కళ్యాణమహోత్సవం జరిగింది. అనంతరం స్వామివారిని పల్లకిలో కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహించారు. ఉదయం రథం వద్ద నిత్యహోమం, బలి హారణం, మధ్యాహ్నం మహానివేదన, సాయంత్రం 6 గంటలకు అలంకరించిన రథంపై కాశీవిశాలాక్షమ్మ విగ్రహాలను కూర్చుండబెట్టి ఆలయ ధర్మకర్త కీ.శే.యోగేశ్వరగౌడ్ భార్య జమునగౌడ్, డోన్ మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్, లక్ష్మణ్ గౌడులు రథాన్ని ప్రారంభించారు. రథశాల నుంచి ప్రారంభమై సుంకులమ్మ గుడి, కెజిరోడ్డు మీదుగా రామాలయం వరకు సాగింది. భక్తజన సందోహం మధ్య సాగిన రథం ముందు బాణసంచా పేలుస్తూ భక్తుల కోలాహలంతో రథం ముందుకు కదిలింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముచ్చుమర్రి ఎస్ఐ నారేంద్ర పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సొసైటీ చెర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి, కరుణాకరెడ్డి, చాకలి శ్రీనివాసులు, కృష్ణ యాదవ్, ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

### కబడ్డీ పోటీల్లో విజేతగా గోనేగండ్ల



**క్రిష్ణగిరి, పిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చుంచు ఎర్రగుడి గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతగా గోనెగండ్ల గ్రామానికి చెందిన జట్టు నిలిచింది.రెండవస్థానంలో పంచలింగాల జట్టు నిలిచింది. మూడవస్థానంలో దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామానికి చెందిన జట్టు నిలిచింది.నాలుగవస్థాన ంలో క్రిష్ణగిరి మండలం తెగదొడ్డి గ్రామానికి చెందిన జట్టు నిలిచింది.వీరికి మొదటి బహుమతిని వీరశేఖర్‌గౌడు, రెండవబహుమతిని గొంగళ్ల గుడ్డెన్నకొడుకు తిమ్మన్న,మూడవ బహుమతిని చిన్నతిమ్మప్ప,నాలుగవ బహుమతిని చిన్న రంగడు గ్రామపెద్దలు,ఉత్సవ కమీటీ సభ్యులతో కలిసి రూ20వేలు,15 వేలు,10వేలు,5వేలు అందజేశారు.ఈ తిరునాల సందర్భంగా హాజరైన భక్తాదులకు అన్నదాత వితరణ కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఉత్సవకమీటీ సభ్యులుప్రకాశ్‌గౌడు, పుల్లయ్య,కత్తి నాగేశు,రామాంజినేయులు,వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఉత్సాహభరితంగా కబడ్డీ పోటీలు....

**– విజేత జట్లకు బహుమతులను ప్రదానం చేసిన నాయకులు – క్రీడల్లో రాణించాలి**



**హొళగుంద, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా వివేకానంద స్వామి కబడ్డీ టోర్నమెంట్ ఘన విజయం సాధించింది. వివేకానందస్వామి కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్సాహ భరితంగా, క్రీడాస్ఫూర్తి నిండుగా జరిగింది. గ్రామ యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను అద్భుతంగా నిర్వహించారు. మొదటి బహుమతి రూ.30 వేలు విన్నర్ కప్ అద్భుతమైన జట్టు సమన్వయం, ధైర్యం పట్టుదలతో పోటీ చేసిన సిరిగిరి టీం విజేతగా నిలిచి విన్నర్ కప్‌ను అందుకుంది. ఈ విన్నర్ కప్తఓ పాటు రూ.30 వేలు నగదు బహుమతిని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ తనయుడు, యువ నాయకుడు ఈబీజీ రాజేంద్రగౌడ్ అందించారు. 2వ బహుమతి రూ.20 వేలు రన్నర్ కప్ పోటీ చివరి వరకు ఉత్కంఠభరితంగా పోరాడిన ఎస్ఎస్ఎఫ్ టీం రన్నర్‌గా నిలిచి ప్రేక్షకుల ప్రశంసలను అందుకుంది. వందవాగిలి సర్పంచ్ శేషన్న, ఎండీహళ్లి సర్పంచ్ సుధాకర్‌లను అందించారు. మూడో బహుమతిని శివప్రకాష్ రూ.10 వేల నగదును కేఎంటీ టీంకు అందించారు. కబడ్డీ టోర్నమెంట్‌కి షీల్డ్ దాతలు నాలుగో బహుమతిని టీడీపీ యువ నాయకులు కోగిలతోట రంగ, కోగిలతోట ప్రహ్లాద్‌స్వామి అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని రాణించాలన్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ఇంత గొప్ప స్థాయిలో కబడ్డీ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### శ్రీశ్రీ పక్కీరప్పస్వామి సన్నిధిలో అన్నదానం



**తుగ్గలి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మీటే తండా సమీపాన అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీశ్రీ పక్కీరప్పస్వామి సన్నిదానంలో సోమవారం భక్తులకు మదనంతపురం పసుల శ్రీరాములు, పసుల ఈశ్వరమ్మలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ముందుగా దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహాశివరాత్రి సందర్భంగా అత్యంత భక్తిశ్రద్దలతో ప్రతి ఏటా భక్తులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని శ్రీశ్రీపక్కీరప్పస్వామి కరుణకటాక్షాలతో ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురాగ్యోలతో ఉండాలే చూడాలని కోరుకున్నట్లు వారు తెలిపారు..

### వేళకు రాని బస్సులతో ప్రయాణికుల అగచాట్లు

**పత్తికొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వేళలకు రాని ఆర్టీసీ బస్సులతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. కర్నూలుకు ఉన్నన ప్రైవేట్ భాగస్వామ్యంతో నడిచే బస్సులు ఏదో రిపేరి సాకుతో బస్సులను నడపడంలేదు, దీంతో ప్రయాణికులు బస్టాండులో బస్సుల కోసం పడిగాపులు కాస్తు గంటల తరబడి ఎదురుచూస్తు ఉండిపోతున్నారు. ప్రధానంగా గుత్తి, గుంతకల్, ఆదోని మధ్యాహ్నం రెండు గంటల నుండి బస్సులు పూర్తిస్థాయిలో లేక పోవడంతో గుత్తికి వెళ్ళే ప్రయాణికులు రాత్రి ఏడు గంటల వరకు వేచి ఉండాలి. బస్టాండు ప్రాంగణం అంత చెత్త చెదారంతో నిండిపోయిన పట్టించుకునే వారు లేరని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రైవేట్ వాహానాల పార్కింగ్ కోసం టెండర్లు పాడిన నేటి వరకు ఆచరణలోకి రాలేదు.కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పందించి వెంటనే సమయపాలనతో బస్సులు నడపాలని ప్రయాణికులు కోరారు.

### ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**–టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ**



**ఆస్పరి,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** గ్రామాలలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండలలో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీపంచలింగేశ్వరస్వామి ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసనాయన ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. శ్రీపంచలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి పురస్కారించుకొని నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాల గురించి తెలుసుకున్నారు. అనతి కాలంలోనే ఆలయ అభివృద్ధి చెందడం గ్రామ ప్రజల అదృష్టమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలన్నారు. టిడిపి నాయకులు వెంకటేష్, నారాయణ, శ్రీనువాసులు, సీతన్న, రవి, రంగన్న, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

### క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తాం

**– వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి – జాతర సందర్భంగా వాలీబాల్ కోర్ట్ ప్రారంభం**



**మంత్రాలయం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త;** క్రీడాకారులకు తనవంతు సహాయ సహాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెట్నహళ్లి గ్రామంలో శ్రీ భీరలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా నూతన వాలీబాల్ కోర్టును ఆయన సోమవారం ప్రారంభించారు. ముందుగా భీంరెడ్డిని వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రకమైన క్రీడాకారులైనా సహాయం కోసం తమను సంప్రదించవచ్చన్నారు. చెట్నహళ్లి గ్రామ ప్రజలు జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ వీరనాగుడు, ఎంపీటీసీ రామాంజినేయులు, ఇంజనీర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ గంగుల వెంకటేష్, గంగుల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### టోర్నమెంట్ విజేతకు బహుమతుల ప్రదానం

**– రూ.25 వేలు నగదు, ట్రోఫీ అందజేత**



**మంత్రాలయం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త;** మండల పరిధిలోని చెట్నహళ్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ భీరలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతకు సోమవారం బహుమతులను ప్రదానం చేశారు. టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి తనయులు, యువ నాయకులు రాజారెడ్డి చేతుల మీదుగా విజేత జట్టుకు రూ.25 వేలు నగదుతో పాటు ట్రోఫీని అందించారు. కావునా క్రీడల్లో పాల్గొనే యువతీ, యువకులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని రాజారెడ్డి కోరారు.మంచాల సొసైటీ డైరెక్టర్ చేపల నాగేష్, సీనియర్ నాయకుడు మేకల మల్లేష్, పెద్ద లక్ష్మయ్య, డీలర్ గోపాల్, విద్యాకమిటీ చైర్మన్ పరమేష్, గ్రామ అధ్యక్షులు నరసింహులు, వీరేష్, రామ్మూర్తి, రామాంజులు, హనుమయ్య, రామకృష్ణ, నాగరాజు, వెంకటరామగౌడ్, హనుమంతు, జయరాముడు పాల్గొన్నారు.

### గోనెగండ్లలో గొలుసు దొంగతనం

**గోనెగండ్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని వీవర్స్ కాలనీలో సోమవారం మధ్యాహ్నం ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు నేసే యంకమ్మ గొంతులో ఉన్న బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని పారిపోయారు. భాధితురాలు యంకమ్మ తెలిపారు.వివరాల మేరకు యంకమ్మ చిరువ్యాపార దుఖానంలో ఉండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్ కొన్నారు.తాగేందుకు నీళ్లు ఇవ్వాలని అడుగగా నీరు ఇచ్చేందుకు వెను తిరిగిన వెంటనే ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని ఎమ్మిగనూరు వైపు ద్విచక్రవాహనం పై పారిపోయారు.విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు.

### ప్రజలు మెచ్చిన బడ్జెట్..



**మంత్రాలయం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త;** ప్రజలు మెచ్చిన బడ్జెట్ ఇదని, రాష్ట్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు,ఆర్థిక మంత్రి సమ ర్పించిన ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ దిశగా ఒక సమగ్ర ప్రణాళికగా నిలిచిందన్నారు. రూ.3,32,205 కోట్ల భారీ బడ్జెట్‌తో అన్ని వర్గాల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యతఇవ్వడం అభినందనీయమన్నారు. ముఖ్యం గా రూ.53,915 కోట్లు మూలధ వ్యయం కేటాయించడం ద్వారా రాష్ట్ర మౌలికవసతుల అభివృద్ధికి బలమైన పునాది వేయడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని చూపిస్తుందన్నారు. ధరల స్థిరీకరణ నిధి కింద గతంలో రూ.1200 కోట్లు, ఈ ఏడాది మరో రూ.500 కోట్లు కేటాయించడం రైతులకు పెద్ద ఊరట అని చెప్పారు. విద్యారంగానికి రూ.32,308 కోట్లు, వైద్య రంగానికి రూ.19,306 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.6,357 కోట్లు కేటాయించడం ప్రజల మౌలిక అవసరాలపై ప్రభుత్వ దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. సామాజిక న్యాయం దిశగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు భారీగా నిధులు కేటాయించడం సమగ్ర అభివృద్ధికి నిదర్శనమన్నారు. పెన్షనర్లకు రూ.27,719 కోట్లు, పంచాయతీ రాజ్‌శాఖ రూ.22,942 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.14,539 కోట్లు కేటాయించడం గ్రామీణ, పట్టణ సమతౌల్య అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. యువతకు ఉపాధి అవకాశల కల్పనలో భాగంగా 30,607 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సంతోషకరమైన విషయమన్నారు.

# నల్లమల లో డీజే సౌండ్ లతో.. పరుగులు తీసిన పెద్దపులి..!?

**: పెద్దపులి గణాంకాలు గాలిలో దీపమేనా..**
**: వైల్డ్ లైఫ్ యాక్ట్ చట్టాలు ఏమవుతున్నాయి.**
**: అలజడితో పరుగులు పెట్టిన వన్యప్రాణులు.**

**ఆత్మకూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**
నల్లమల లో పెద్ద పులుల అభయారణ్యంలో నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ ప్రాజెక్టు పరిధిలో గత రాత్రి జరిగిన భారీ శబ్దాలతో డిజె సౌండ్లు లతో పెద్దపులి తమ ఆవాసాలను వదిలి పరుగులు పెట్టిన తీరుపై వన్య ప్రాణి ప్రేమికులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైల్డ్ లైఫ్ చట్టాన్ని తొక్కిపెట్టి అందులో ఉన్న లోసగులను లను కనుగొని 1972 వన్యప్రాణి చట్టం కింద అడవిలో డిజె సౌండ్లు మైకులు జనం వెళ్లేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదు అయితే ఆ నిబంధనలు తుంగలో తొక్కి అధికారి తనకు అడ్డుగా ఉన్న ఓ పై స్థాయి అధికారులు రాజకీయ నాయకులతో చేతులు కలిపి ఆ ఉన్నత అధికారిపై బదిలీ వేటు వేయించారు. అడ్డుగా ఉన్న అధికారి లేకపోవడంతో అటవీ శాఖలో కొందరు ఉద్యోగులు పెద్దపులి గణాంకాలను ప్రక్కన పెట్టి అడవిలోనే పండగ చేసుకుంటున్నారు. ఈ శబ్దాలతో ప్రశాంతమైన పర్యావరణంతో పాటు పచ్చని అడవుల్లో ఆవాసం ఉంటున్న పెద్దపులి ఆ శబ్దాలు విని అడవిలో వింత ప్రపంచం తయారయిందని నోరు ఎరగని మూగజీవాలైన వన్యప్రాణులు అడవిని వదిలేసి జన ప్రాంతంలోకి పరుగులు తీసినట్లు విశ్వసనీయమైన సమాచారం. ఏది ఏమైనప్పటికీ చట్టాలతో అటవీ హక్కుల నిబంధనలను పాటించాల్సిన అటవీశాఖ అధికారులు పెద్దపులి పరుగులు తీస్తున్న తీరుపై రాష్ట్ర ఉన్నత అధికారులు నల్లమల లో అటవీశాఖ సిబ్బంది తీరుపై చర్యలు తీసుకుంటారా లేక చేతివాట కోసం కక్కుర్తి పడిన కాసుల అధికారులకే కొమ్ము కాస్తారని విషయాన్ని వేచి చూద్దాం.

# రంజాన్ మాసం పురస్కరించుకొని ఉచిత ఓపి వైద్యసేవలు

**– మంత్రి ఎన్ఎండి ఫరూక్**
**నంద్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధిః**
పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని డాక్టర్ మహమ్మద్ రఫీ ఉచిత వైద్యసేవలు అందించడం సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రిఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం తమ క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ డాక్టర్ మహమ్మద్ రఫీ, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు




డాక్టర్ రవికృష్ణ, టీడీపీ జిల్లా వైద్యవిభాగం అధ్యక్షులు డా.మధు సూదన్‌రెడ్డి, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు అరిఫా బానుతో కలిసి నెలరోజుల పాటు జరిగే ఎముకలు, కీళ్ళ ఉచిత ఓపి వైద్యసేవల పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఈనెల 18 నుండి వచ్చేనెల రంజాన్ పండుగ వరకు స్థానిక పద్మావతి నగర్‌లోని జిఎస్ఆర్ ఆసుపత్రిలో ప్రముఖ ఎముకలు, కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు వరకు ఉచిత ఓపి వైద్యసేవలు అందించడం అభినందనీయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నంద్యాల వైద్యులు సేవా దృక్పదంతో పలువైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు

## ఆదోని అన్న క్యాంటీన్ సలహా కమిటీల నియామకం

**కర్నూలు సీటీ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**
గౌరవ ఆదోని శాసనసభ్యులు పివి పార్థసారథి నాయకత్వంలో శ్రీనివాస్ భవన్ వద్ద గల అన్న క్యాంటీన్ చైర్మన్గా కౌన్సిలర్ ఏవి సురేష్ , మహిళా సమాఖ్య సభ్యులు భాగ్య లక్ష్మి, ఎం సి హెచ్ హాస్పిటల్ పక్కనగల అన్న క్యాంటీన్ చైర్మన్గా కౌన్సిలర్ చిన్న, మహిళ సభ్యులుగా వినిత గుప్తా, ఓల్డ్ ఫ్లైఓవర్ పక్కనగల అన్న క్యాంటీన్ చైర్మన్గా వెల్లాల లలితమ్మ, మహిళా సభ్యురాలుగా నూర్జహాన్ నియమతులయ్యారని వీరితోపాటు స్వచ్ఛత సేవా సంఘం సభ్యులు అధికారులు కమిటీలో ఉంటారని బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్ సోమవారం సాయంత్రం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఆదోని అన్న క్యాంటీన్లో మరింత మెరుగైన వసతులు సేవ కల్పించాలని సంకల్పంతో సలహా కమిటీలను ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామ సమీపంలో గల గుండు మల్లేశ్వరస్వామి ప్రాంగణంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మల్లేశ్వరస్వామికి పూజలు నిర్వహించి అనంతరం రాష్ట్రస్థాయి జూనియర్ బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దుల యజమానులు గెలుపోటములను సమానంగా భావించాలని ఎద్దుల యజమానులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కర్నూలు నంద్యాల జడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి, కొలిమిగుండ్ల మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌జైల్ ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి




**నందికొట్కూరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:**
పట్టణంలోని సబ్‌జైల్ (ఉపకారాగారం) ను న్యాయ సేవాధికార సంస్థల సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి బి.లీలా వెంకటశేషాద్రి సోమవారం అకస్మిక తనిఖీ చేసి ముద్దాయిలతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతు ఆర్థిక స్థోమత లేక న్యాయవాదిని నియమించుకోలేని ముద్దాయిలకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు.70 సంవత్సరాలు పైబడి ఎవరైన ముద్దాయిలు ఉన్నారా అని ఆరా తీశారు.ముద్దాయిల కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైల్లోని లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సంధర్శించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ల ద్వారా ఉచితంగా న్యాయ సేవల గురించి మరియు న్యాయ సలహాలను పొందవచ్చు అన్నారు, ఏదైన న్యాయ సేవల సమస్యల కోసం ఉచిత న్యాయవాది ద్వారా కానీ లేదా ఆన్లైన్ ఉచిత హెల్ప్‌లైన్ నెంబరు 15100 ద్వారా గాని ఫిర్యాదు చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే జైలు పరిసరాల ప్రాంతాలను మరియు భోజన వసతులు, వైద్య సదుపాయాల గురించి జైలు ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌ను జడ్జి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది ఎస్.మద్దయ్య, డాక్టర్.ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## కారు.. బోల్తా..!

**– డ్రైవర్‌కు గాయాలు**
**రుద్రవరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని ముత్తలూరు గ్రామ సమీపంలో మలుపువద్ద కారు బోల్తా పడడంతో డ్రైవర్‌కు తీవ్రగాయాలు అయినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థుల వివరాల మేరకు సోమవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో అహోబిలంవైపు నుండి వస్తున్న కారు ముత్తలూరు గ్రామ సమీప మలుపు వద్ద ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద ఒక్కసారిగా అదుపుతప్పి కాల్వలో దూసుకెళ్లిందన్నారు. ఈప్రమాదంలో కారు డ్రైవర్‌కు గాయాలయినట్లు వారు తెలిపారు. నిద్రమత్తే ఈప్రమాదానికి కారణమని తెలుసో ్తంది. అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత ్సవాలు ప్రారంభం అవుతున్న వేళ భక్తులు వేలాదిగా తరలివస్తారని వాహనాలకు రోడ్డు మలుపుల వద్ద ప్రమాదసూచిక బోర్డులు ఏర్పాటుచేసి ప్రమాదాలు నివారించడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.



# రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ - ఎమ్మెల్యే

**నందికొట్కూరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగిందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం పట్టణంలోని పి4 కారా ్యలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ భవిషత్తుకు భ్లూప్రింట్ బడ్జెట్ గణాంకల పుస్తకం కోట్లాది మంది ప్రజల జీవితల్లో ్ల మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్ మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచయితీరాజ్, మహిళా సంక్షేమ రంగాలను బలోపితం చేసే విధంగ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి కేశవ్ బడ్జెట్‌ను ప్రైవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సమగ్రాభివృద్దే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్నడు లేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వనికే దక్కుతుందన్నారు. వ్యవసాయ అనుభంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించి రైతుల ప్రభుత్వం అని నిరూపించారని, గత ప్రభుత్వ అయిదేళ్ళలో ధరల స్థిరీకరణకు ఖర్చు చేసింది రూ.880 కోట్లు మాత్రమే అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాయలసీమ రైతంగాన్ని ఆదుకునేందుకు ఎత్తిపోతల పథకం, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా హార్టికల్చర్ పోత్రాహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. గత ప్రభుత్వ హాయాంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారని, ప్రస్తుత బడ్జెట్‌లో ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ జి.బాస్కర్‌రెడ్డి,లాయర్ జాకీర్ హుస్సేన్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా శివపార్వతుల.. కళ్యాణ మహోత్సవం..!

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
మండలంలోని తూడిచెర్ల, పారుమంచాల, తంగ డంచ, జూపాడుబంగ్లా గ్రామంలోని శివాలయాల్లో శివపార్వతుల కళా ్యణమహోత్సవం సోమవారం తెల్లవారుఝామున లింగోద్భవ అనంతరం వైభవంగా జరిగింది. తూడిచెర్లలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్వామివార్లకు సాంప్రదాయ బద్దంగా పట్టువస్త్రాలు సమరి ్పంచారు. అనంతరం పెళ్లి కుమారుడు తరుపున హేమంతు యాదవ్, పెళ్లికూతురు తరుపున శ్రీహిత లు కళ్యాణ మండపంలో కూర్చోని వివాహానికి సంబంధించిన ఏర్పాట్లు చేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండుగగా స్వామివారి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఉదయం శ్రీ భ్రమరాంభ అమ్మవారికి సామూహిక భోణాల పాదయాత్ర నిర్వహించారు. ఉత్సవ మూర్తులను గ్రామపురవీధుల గుండా ఊరేగించారు. సా ్వమివార్లకు ఊయాల పల్లకి నిర్వహించారు. అదే



విధంగా పారుమంచాలలో మార్కేండేయ స్వామి దేవాలయంలో ధర్మకర్త పుల్లమ్మ ,వేణుగోపాలు ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అగంరంగ వైభవంగా జరిగింది. తంగడంచలో అర్ధరాత్రి లింగోద్భావం అనంతరం శ్రీ కాశీవిశ్వనాథజస్వామి వారి కళ్యాణమహోత్స వం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

**– పీజీఆర్ఎస్‌కు 100 ధరఖాస్తులు**
**– రెవిన్యూ క్లినిక్ ద్వారా 34 అర్జీల స్వీకరణ**
**– జిల్లా రెవిన్యూ అధికారి డి రామునాయక్**
**నంద్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధిః**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా స్వీకరించిన ప్రతి ధరకాస్తును నిర్ణిత గడువులోగ నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి డి రాము నాయక్ సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన కార్యక్రమలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై 100ధరఖాస్తులు స్వీకరించబడినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఉమా మహేశ్వరీ తదితర శాఖల అధికారులు పాల్గొని ప్రజల అర్జీలు స్వీకరించారు. ఈసందర ్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలకు సరైన విధంగా కేటాయించాలని సూచించారు. నిర్ణిత సేవా ప్రమాణాల గడువు (ఎస్ఎల్ఏ) దాటిపోకుండా సమస్యలను పరిష్కరించాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల సంతృప్తిస్థాయిని కూడ సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

**రెవిన్యూ క్లినిక్స్ ద్వారా 34 అర్జీలుః**
భూ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ క్లినిక్స్‌ను ఏర్పాటు చేసినట్లు డిఆర్వో తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశం ఉందని చెప్పారు. రెవిన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 34 ధరఖాస్తులు స్వీకకరించగా వాటిలో అడంగల్ సవరణకు 8, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు 22 ఏ భూములకు సంబంధించినవి 3, అసైన్డ్ భూ అక్రమణలు సంబంధిచినవి 4, రెవిన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 17, సర్వే, రీ సర్వేకు సంబంధించినవి 2, అన్ని ధరఖాస్తులను ప్రత్యేక శ్రద్దతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని డిఆర్వోకు స ్పష్టం చేశారు.



# నల్ల బ్యాడ్జీలు ధరించి,, వీఆర్వోలు నిరసన




**: అధిక పని భారంతో ఒత్తిడిని తగ్గించాలి**
**ఆత్మకూరు ఫిబ్రవరి 16**
**ప్రభాతవార్త :**
గ్రామస్థాయిలో పనిచేసే రెవెన్యూ అధికారులకు పని ఒత్తిడి తగ్గించాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్నట్లు వీఆర్వోలు భాస్కర్, షాల్మియా, చంద్రపాల్, రషీద్, సోమశేఖర్, గౌసాని, శ్రీలక్ష్మి, వెంకటరమణలు అన్నారు. సోమవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట విఆర్వోలు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం వీఆర్వోలు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులకు పని ఒత్తిడి పెరగడం, అధికారుల తీరు మారకపోవడంతో కొందరు వీఆర్వోలు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మరికొందరు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో ఏ జాబ్ చార్ట్ ప్రకారం పని చేయాలా అర్థం కావడం లేదని, రాష్ట్ర, జిల్లాస్థాయి రెవెన్యూ జిఎస్ డబ్ల్యూఎస్. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఓ పక్క రెవెన్యూ అధికారులు మరోపక్క జిఎస్ డబ్ల్యూ ఎస్. అధికారులు పని ఒత్తిడి పెంచుతున్నారని తక్కువ సమయంలో ఇచ్చిన పని పూర్తి చేయాలంటూ ఆంక్షలు విధించడంతో వీఆర్వోలు ఆందోళనకు గురవుతున్నారు అన్నారు. రాత్రనక పగలనక పనులు అప్పగిస్తూ సెలవు దినాల్లో సహితం విధులు నిర్వహించాల్సి న పరిస్థితి ఏర్పడిందని పని ఒత్తిడి తట్టుకోలేక వీఆర్వోలు అగ్రైత్యాలు చేసుకుంటున్నారని అన్నారు. జనవరి నెల 12 నుంచి వర్క్ టూల్ అమలు చేయాలని రాష్ట్ర సంఘం ఉన్నతాధికారులకు వినతులు సమర్పించడం జరిగిందని అన్నారు. అధికారులు స్పందించి వీఆర్వోలకు అనుమతిని తగ్గించాలని లేదంటే రాష్ట్ర గ్రామరెవెన్యూ సంఘం పిలుపుమేరకు ఏ కార్యచరణ చేయడానికి అయినా సిద్ధమేనని తెలియజేశారు రెవెన్యూ శాఖలో వీఆర్వో లే కీలకంగా విధులు నిర్వహించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పని భారం తగ్గించకపోతే ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని వీఆర్వో సంఘం నాయకులు ఘాటుగా ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు

# హత్య కేసులో ముద్దాయికి.. జీవిత ఖైదు



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త;**
గొనెగండ్ల మండలం బి.అగ్రహారం గ్రామానికి చెందిన హరిజన హంద్రీ దేవదాసు అనే వ్యక్తి ఓ మహిళను చంపిన కేసులో ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చినట్లు కోర్టు మానిటరింగ్ ఏఎస్ఐ నరసింహులు సోమవారం విలేకరులకు తెలిపారు. గొనెగండ్ల మండలం బైలుప్పల గ్రామానికి చెందిన హరిజన లక్ష్మితో హంద్రీ దేవదాసు వివాహేతర సంబంధం కొనసాగిస్తూ కొద్ది రోజులు ఆమెపై అనుమానం కలిగి అప్పుడప్పుడు కొట్లాడుతూ ఉండేవాడు. 06-06-2021న బంధువుల పెళ్లికి వెళ్లి ఇంటికి రాలేదని 13-06-2021న మృతురాలి తల్లి కిష్టమ్మ గొనెగండ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విమెన్ మిస్సింగ్ కేసుగా నమోదు చేశారన్నారు. 302 ఐపీసీగా కేసు రిజిస్టర్ చేసిన సీఐ మంజునాథ్ ముద్దాయిని అదుపులోకి తీసుకుని విచారించగా, తనంతట తానే మృతురాలిని గుంతకల్ చర్చికి వెళదామని తన మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని కసాపురం సమీపంలోని అడవిలో మృతురాలితో గొడవపడి హత్య చేసి, తన వద్ద ఉన్న పెట్రోల్‌తో ఆమెను ఆనవాళ్లు గుర్తు పట్టకుండా కాల్చి ఆమెపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలను తీసుకుని వెళ్లినట్లు ముద్దాయి పోలీసుల విచారణలో వాంగ్మూలం ఇచ్చాడన్నారు. అనంతరం సీఐ ముద్దాయిని కోర్టులో హాజరుపరచగా, తుది తీర్పు సోమవారం వెలువరిస్తూ జడ్జి పి.జె.సుధ తీర్పునిచ్చారన్నారు. ముద్దాయిపై కర్నూలు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఒక కేసు, తెలంగాణ రాష్ట్రంలోని షాద్ నగర్‌లో ఒక అమ్మాయిని చంపినట్లు, మరొక కేసు నమోదై విచారణలో ఉన్నాయని తెలిపారు. ప్రాసిక్యూషన్ తరపున పీపీ మోతిలాల్ వాదనలు వినిపించాడన్నారు.

## 18 న యాగంటి శివదీక్ష విరమ దీక్ష విరమణం

**: పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్‌రెడ్డి**
**బనగానపల్లె ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 18 న శివదీక్ష మాలవిసర్జన కార్యక్రమం ఉంటుందని శివదీక్ష గురుస్వామి, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. మహా శివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆయన సతీసమేతంగా యాగంటి క్షేత్రానికి విచ్చేసి దేవస్థానంలో స్వామి వారికి సోమవారం తెల్లవారుజామున స్వామివార్ల కళ్యాణోత్స వంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కఠోరనియమాలతో గత 40 రోజులుగా పాటిస్తున్న శివదీక్షను మాలవిసర్జన చేసి దీక్ష విరమిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం పాతపాడు ముఖద్వారం నుంచి పాదయాత్రగా బయలుదేరి యాగంటి దేవస్థానం చేరుకుని దేవస్థానంలో మాల విసర్జన చేపడుతామని ఆయన అన్నారు. గత మండల కాలం దీక్ష పాటించి మాల విసర్జనచేసే శివ స్వాములకు శ్రీ ఉమామహేశ్వర నిత్య అన్నదాన సంస్థ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆయన తెలిపారు.

## కన్నుల పండువగా.. రథోత్సవం..!



**నందికొట్కూరు,ఫి బ్రవరి 16,ప్రభాతవార్త:**
నందికొట్కూరు పట్టణంలోని సర్వమంగళ భానులింగేశ్వరస్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మహా శివరాత్రి పండుగ సందర్భంగా సోమవారం సాయంత్రం రథోత్సవం పురవీధులగుండా రంగా రంగా వైబోగంగా జులకంటి అనీల్ శర్మ స్వామి రవి శర్మ మరియు ధర్మకర్త జయరాం గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## కోవాబన్ వ్యాపారి పై దాడి అమానుషం

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



కోవా బన్ అమ్ముతూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్న శేక్షావలి మరియు జావీద్ గార్లపై దాడి దురదృష్టకర సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాననీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కర్నూలు మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విభేదాలు సృష్టించాలనే దురుద్దేశంతో ఒక యూట్యూబర్ వారిని వేధించడం, వారి సరుకును పారేయడం మరియు బెదిరించడం చాలా బాధాకరం మరియు ఆందోళన కలిగించే విషయం.ఇలాంటి ప్రవర్తన అస్సలు ఆమోదయోగ్యం కాదు. కష్టపడి నిజాయితీగా జీవనం సాగిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకోవడానికి ఎవరికీ హక్కు లేదు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం పూర్తిగా తప్పు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా సంబంధిత అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.నేను వ్యక్తిగతంగా వారితో మాట్లాడి, వారు ఒంటరిగా లేరని వారికి ధైర్యం చెప్పాను. ఈ కష్ట సమయంలో మేమంతా వారి కుటుంబాలతో కలిసి ఉన్నామని వారికి హామీ ఇచ్చామనీ తెలిపారు.పేదరికానికి మతం ఉండదు. ఒక పేద వారికి ఒక్కటే తెలుసు కష్టపడి పని చేసి తన కుటుంబాన్ని పోషించడం. కానీ దురదృష్టవశాత్తు కొందరు మీడియా మరియు సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేసి, అమాయకులపై లక్ష్యంగా చేసుకొని సమాజంలో విభజన సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారనీ. ఈ చర్య ఇంతటితో ఆగాలని కోరారు.ఈ సందర్భంలో మానవత్వంతో ముందుకు వచ్చి మద్దతుగా నిలిచిన సమాజంలోని ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ సానుభూతి, ఐక్యత మరియు దయ ద్వేషంపై ఎప్పుడూ గెలుస్తాయని తెలిపారు.మనము అందరం న్యాయం, మానవత్వం మరియు శాంతి కోసం ఐక్యంగా నిలుద్దాం, కోవాబన్ వ్యాపారికి సపోర్టుగా ఉండి ధైర్యాన్ని ఇవ్వాలని ఆయన తెలిపారు.

## ప్రమాద బాధితుడికి బీసీజెఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**బనగానపల్లె ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**
బనగానపల్లె పట్టణంలోని వడ్డెపేట ప్రాంతానికి చెందిన దూదేకుల మోలాలి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయపడి చికిత్స పొందుతున్నాడు సోమవారం, రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ తరఫున రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు

